# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :274 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 13-01-2026 | పేజీలు:4 వెల: 2.00


## రెస్టారెంట్లు సర్వీస్ ఛార్జిని విధించరాదు

న్యూఢిల్లీ: ఫుడ్ బిల్లుపై ఆటోమేటిక్‌గా సర్వీస్ ఛార్జిని విధించడానికి రెస్టారెంట్లకు చట్టపరమైన మద్దతు లేదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇటువంటి చర్యలు వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథరిటీ (సీసీపీఏ) తెలిపింది. ఈ నిబంధనను పాటించని రెస్టారెంట్లపై చర్య తీసుకునే అధికారం సీసీపీఏకు ఉందని ఢిల్లీ హైకోర్టు 2025లో తీర్పు చెప్పింది. 10 శాతం సర్వీస్ ఛార్జిని ఆటోమేటిక్‌గా వేస్తున్నారని రెస్టారెంట్లపై నేషనల్ కన్జూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై స్పందించిన సీసీపీఏ స్పందించి, దేశంలోని 27 రెస్టారెంట్లపై చర్యలు తీసుకుంది. సీసీపీఏ 2022లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ఛార్జి గురించి ముందుగా కస్టమర్లకు రెస్టారెంట్లు తెలియజేయాలి. అనంతరం కస్టమర్లు స్వచ్ఛందంగా చెల్లించొచ్చు. కస్టమర్లను బలవంతపెట్టకూడదు. సర్వీస్ ఛార్జిని చెల్లించడానికి తిరస్కరించే కస్టమర్‌ను రెస్టారెంట్లోకి ప్రవేశించకుండా నిరోధించకూడదు, అదేవిధంగా సర్వీస్‌ను

## అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా గుజరాత్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ మొదలైంది. అహ్మదాబాద్ లోని సబర్మతి నదీతీరం లో ఈ కైట్ ఫెస్టివల్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఉదయం ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ కలిసి పతంగిని ఎగురవేశారు. కాగా, గుజరాత్‌లో ఏటా జరిగే ఈ కైట్ ఫెస్టివల్‌కు ఒక చరిత్ర ఉన్నది. అహ్మదాబాద్‌కు చెందిన మాస్టర్ కైట్ మేకర్ రసూల్‌భాయ్ రహీంభాయ్ 1989 జనవరి 7న 500 గాలిపటాల రైలును తయారుచేసి ఎగరవేశాడు. అప్పటి నుంచి ప్రతి ఏడాది అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. గుజరాత్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కైట్ ఫెస్టివల్ జరుగుతున్నది. ఇక జనవరి 14 వరకు ఈ కైట్ ఫెస్టివల్ కొనసాగనుంది. దాదాపు 50 దేశాలకు చెందిన 135 మంది అంతర్జాతీయ కైట్స్ ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అంతేకాదు, వివిధ ప్రాంతాల్లో ప్రజలు కూడా



ఈ ఫెస్టివల్‌లో పాల్గొని పతంగులు ఎగురవేస్తారు.

## అల్లర్లతో అట్టుడుకుతున్న ఇరాన్.. 500 మందికిపైగా మృతి

ఇరాన్ అట్టుడుకుతున్నది. ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో నిరసనలపై ఆ దేశం ఉక్కుపాదం మోపుతోంది. సైన్యం కాల్పుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ ఆందోళనల్లో మృతుల సంఖ్య 500 దాటింది. దాదాపు 530 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికాకు చెందిన మానవ హక్కుల సంఘం తెలిపింది. దాదాపు 490 మంది నిరసనకారులు కాగా, 48 మంది భద్రతా సిబ్బంది మరణించినట్లు సమాచారం. రెండు వారాల్లో దాదాపు 10,600 మందికి పైగా అరెస్ట్ అయినట్లు పేర్కొంది. ఇరాన్ దవాఖానలు శవాల కుప్పలతో నిండిపోయినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. టెహ్రాన్ సహా దేశవ్యాప్తంగా దవాఖానల్లో శవాలు ఒకదానిపై మరొకటి పడి ఉన్నాయని, రోగులతో వార్డులు కిటకిటలాడుతున్నాయని మెడికల్ వర్కర్స్ తెలిపారు. మరోవైపు ఇరాన్‌లో తాజా పరిస్థితులపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఖమేనీ ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌పై సైనిక చర్య అవకాశాల్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది.



ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము రంగంలోకి దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. దీంతో ఇరాన్ సైతం అమెరికాకు కీలక హెచ్చరికలు చేసింది. సైనిక చర్య బెదిరింపులు చేస్తే అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని టెహ్రాన్ బెదిరింపులకు పాల్పడింది.

## విజయవాడ వస్తున్న ఎయిర్ ఇండియా విమానం జైపూర్‌లో ల్యాండింగ్

ఢిల్లీ నుంచి విజయవాడ వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడింది. విమానం గాల్లో ఉండగా.. అందులోని ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురయ్యారు. దీంతో పైలట్ విమానాన్ని జైపూర్ మళ్లించారు. అక్కడ అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఇవాళ ఉదయం ఎయిర్ ఇండియా విమానం ాx-2571 ఢిల్లీ నుంచి విజయవాడ బయల్దేరింది. అయితే, విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురయ్యాడు. అప్రమత్తమైన సిబ్బంది ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు. వారి అనుమతులతో విమానాన్ని జైపూర్‌కు మళ్లించారు. ఉదయం 6:45 గంటల సమయంలో విమానం జైపూర్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.




విమానం ల్యాండ్ అయిన వెంటనే అస్వస్థతకు గురైన ప్రయాణికుడిని అత్యవసర వైద్యం కోసం అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం విమానం విజయవాడ బయల్దేరింది.

## ముత్తంగి టోల్‌గేట్ వద్ద భారీగా గంజాయి పట్టివేత.. ముగ్గురు అరెస్టు

సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ముత్తంగి ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ గేట్ వద్ద పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా హ్యుందాయి కారు, డీసీఎం వాహనాలను తనిఖీ చేయగా 92 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ గంజాయిని ఒడిశా నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు తరలిస్తుండగా పట్టుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. ఈ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను సోలాపూర్‌కు చెందిన సచిన్ గంగారాం, మహేశ్, విజయ్‌గా గుర్తించారు. అలాగే మొత్తం 92 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.11 వేల నగదు, హ్యుందాయి కారు, డీసీఎం వాహనం, ఐదు సెల్‌ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఈ గంజాయి సరఫరా వెనుక ఉన్న ముఠాపై పోలీసులు దృష్టిసారించారు.



## సీబీఐ విచారణకు హాజరైన నటుడు విజయ్

తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ సీబీఐ విచారణకు హాజరయ్యారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో కీలక నిందితుడుగా ఉన్న విజయ్‌కి సీబీఐ గతవారం సమన్లు పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఢిల్లీలోని సీబీఐ కార్యాలయంలో అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. అధికారులు విజయ్‌ని విచారిస్తున్నారు.కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ క్రమంలో గత వారం విజయ్‌కి సీబీఐ అధికారులు సమన్లు పంపారు. ఈనెల 12వ తేదీన విచారణకు హాజరవ్వాలని అందులో ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఇవాల ఉదయం చెన్నై నుంచి



ఢిల్లీకి చేరుకున్న విజయ్.. అక్కడ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

## సింగూర్ జలాలు ఘన్‌పూర్ ప్రాజెక్టుకు వదిలేవరకు పోరాటం

మెదక్, జనవరి 12 సింగూర్ జలాలు ఘన్‌పూర్ ప్రాజెక్టుకు వదిలేవరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగూరు జలాలు ఘన్‌పూర్ కు వదలాలని మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వ్యవసాయానికి సింగూరు జలాలు వదలకపోవడంతో రైతులు పంటలు సాగు చేయని పరిస్థితి నెలకొందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సింగూరు జలాలు ఘన్‌పూర్ ప్రాజెక్టుకు వదిలి రైతులు రెండు పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష గట్టి సింగూర్ జలాలు ఘన్‌పూర్‌కు వదలడం లేదని ఆరోపించారు. రైతులకు రైతు బీమా, రైతు భరోసా ఇవ్వడకు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు కాదు కదా 13 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు పంటలు పండించే పరిస్థితి లేదన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జనవరి 25న శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో సాలకట్ల రథసప్తమి ఉత్సవం

తిరుపతి : తిరుపతిశ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో జనవరి 25న రథసప్తమి ని వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారు దేవేరులతో కలిసి ఏడు వాహనాలపై ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

25న తెల్లవారు జామున 3 గంటల నుంచి 5 గంటల వరకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి తీసుకొచ్చి చక్రస్నానం, అనంతరం ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు నూర్యప్రభ వాహనంతో శ్రీ గోవిందరాజస్వామి ( +శీజఅఅఝతీఝయిఝంఝఎఎ) వాహన సేవలు ప్రారంభమవుతాయని వివరించారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు హంస వాహనం, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు ఊరేగుతారని వెల్లడించారు.

ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దశేష వాహనం, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు ముత్యపు పందిరి వాహనం,



మధ్యాహ్నం 3.30 నుంచి 5.00 గంటల వరకు సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా గోవిందరాజస్వామి ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామరని అన్నారు. రాత్రి 8 నుంచి 9.30 గంటల వరకు గరుడ వాహనం పై శ్రీవారు దర్శనమిస్తారని పేర్కొన్నారు.

## ఇండియాకంటే కావాల్సిన దేశం ఇంకోటి లేదు..

ఇటీవల ఇండియాపై వరుస ఆంక్షలు విధిస్తూ, హెచ్చరికలు జారీ చేస్తూ వస్తున్న అగ్రదేశం అమెరికా తాజాగా సానుకూల ప్రకటన చేసింది. అమెరికాకు ఇండియాకన్నా ఆవశ్యకమైన దేశం మరోటి లేదంటూ ప్రకటించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ ప్రకటన చేశారు. ఆయన ఇండియాలో అమెరికా రాయబారిగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం (ట్రేడ్ డీల్)పై తదుపరి చర్యలు నేటి (మంగళవారం) నుంచి ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది ట్రంప్ ఇండియాలో పర్యటిస్తారని కూడా సెర్గియో తెలిపారు. ప్రధాని మోదీతో ట్రంప్ స్నేహం స్వచ్ఛమైందని, ఇద్దరి మధ్య ఉన్న సమస్యల్ని వారు పరిష్కరించుకుంటారని భావిస్తున్నట్లు తెలిపారు. “ఇండియా-అమెరికా మిత్ర దేశాలు. ఉన్నతస్థాయిలో సంబంధాలు కలిగి ఉన్నాయి. నిజమైన స్నేహితులు కొన్ని అంశాల్లో విభేధించవచ్చు.

కానీ, వారి మధ్య సమస్యల్ని పరిష్కరించుకుంటారు. ఇండియా ప్రపంచంలోనే పెద్ద దేశం. ఇరు దేశాల మధ్య వాణిజ్యం చాలా అవసరం. వాణిజ్య ఒప్పందంతోపాటు, రక్షణ, తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, ఎనర్జీ, టెక్నాలజీ, ఎడ్యుకేషన్, హెల్త్ వంటి రంగాల్లో ఇరు దేశాల్లో? కలిసి పని చేయాలి. ప్రపంచంలోని అనేక దేశాలు తిరిగాను. ట్రంప్ తో కలిసి పని చేశా.మోదీతో ట్రంప్ స్నేహం ప్రత్యేకమైందని మాత్రం చెప్పగలను. ఇరు దేశాల మధ్య సంబంధాల్ని మరోస్థాయికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే నేను ఇక్కడికి వచ్చా. ట్రంప్ వచ్చే ఏడాది ఇండియాలో పర్యటిస్తారు. ట్రంప్ అర్ధరాత్రి రెండింటికి ఫోన్ చేస్తారు. ఇండియాలో టైం వేరే ఉంటుంది కాబట్టి.. ఇది ఆసక్తికరంగా అనిపిస్తుంది” అని సెర్గియో వ్యాఖ్యానించారు. త్వరలోనే ఇండియా.. ప్యాక్స్ సిలికా అలయన్స్ లో చేరాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## కేటీఆర్‌కు పార్టీ శ్రేణుల ఘన స్వాగతం

మహబూబ్‌నగర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు. అనంతరం మహబూబ్ నగర్ వీదీజ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లుఅబశ్రీశ్రీ, ఉప సర్పంచ్‌లుఅబశ్రీశ్రీ, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు.



## బంగ్లాదేశ్ నుంచి బెలూన్.. అస్సాంలో ల్యాండ్

గౌహతి: బంగ్లాదేశ్‌కు చెందిన పెద్ద బెలూన్ కలకలం రేపింది. పొలంలో పడిన దానిని చూసి గ్రామస్తులు ఆందోళన చెందారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఆ బెలూన్‌పై దర్యాప్తు చేస్తున్నారు. అస్సాంలోని కాచర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం బోరో?లా ప్రాంతంలోని పొలంలో పెద్ద బెలూన్ పడింది. గమనించిన గ్రామస్తులు ఆందోళన చెందారు. దీని గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి ఎగిరి వచ్చిన పెద్ద బెలూన్‌ను పరిశీలించారు. బంగ్లాదేశ్ సిల్హెట్‌లోని గిలాచార ద్విముఖి హై స్కూల్ పేరు, ముగ్గురు వ్యక్తుల ఫొటోలు, బెంగాలీలో వ్యాఖ్యలు దానిపై ఉండటాన్ని గమనించారు. అంతర్జాతీయ సరిహద్దు దాటి అస్సాంలోకి ఆ బెలూన్



ఎలా వచ్చింది అన్నది దర్యాప్తు చేస్తున్నారు.

## లైంగిక దాడిని అడ్డుకున్నందుకు యువతి హత్య

బెంగళూరులో ఇటీవల జరిగిన యువతి మృతి ఘటన కీలక మలుపు తిరిగింది. ఆమెది ప్రమాదవశాత్తు జరిగిన మరణమో, ఆత్మహత్యో కాదని, హత్య అని తేలింది. హత్య చేసింది ఎదురింట్లో ఉండే 18 ఏళ్ల కర్నాల్ కురాయ్ అనే యువకుడిగా పోలీసులు తేల్చారు. బెంగళూరులోని రామమూర్తి పరిధిలోని సుబ్రమణి లే ఔట్ లోని అపార్ట్ మెంట్లో డీకే షర్మిల అనే 34 ఏళ్ల యువతి సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తూ ఉండేది. ఈ నెల 3న ఆమె తన ఫ్లాట్లో మరణించింది. అక్కడి పరిస్తితులు చూస్తే.. ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగిందని, ఊపిరాడక మరణించిందని పోలీసులు ప్రాథమికంగా భావించారు. అయితే, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అక్కడి ఫోరెన్సిక్ నివేదిక, సైంటిఫిక్ ఆధారాల వల్ల అది సహజ మరణం కాదని, హత్య అని తేలింది. దీంతో అనుమానాస్పద వ్యక్తుల్ని విచారించగా.. షర్మిల ఇంటి ఎదురింట్లోనే ఉండే కర్నాల్ కురాయ్ అనే యువకుడు హత్య చేసినట్లుగా అంగీకరించాడు. అయితే, హత్య చేసిన తీరు ఒళ్లు గగుర్పొడిచేలా



ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 3న షర్మిల ఇంట్లో ఒంటరిగా ఉంది. ఇది గుర్తించిన కర్నాల్ రాత్రి 9 గంటల సమయంలో ఆమె ఇంట్లోకి కిటికీ ద్వారా చొరబడ్డాడు. తనతో సెక్స్ కు ఒప్పుకోవాల్సిందిగా బలవంతం చేశాడు. దీనికి ఆమె ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఆమెను ఆమెపై దాడి చేసి, ఊపిరాడకుండా చేశాడు. నోరు, ముక్కు మూసి స్పృహ కోల్పోయేలా చేశాడు.

## రాజకీయ కక్షతోనే ధరణి పోర్టల్‌ను రద్దు చేశారు : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ : ధరణి పోర్టల్ బ్రహ్మాండంగా నడిస్తుంటే అబశ్రీశ్రీరాజకీయ కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి తెచ్చిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. జనగామ మున్సిపల్ అభివృద్ధిపై ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతిలో స్కాం వందలా..వేల కోట్లా తేల్చాల్సి ఉందన్నారు. మీడియా వల్లే ప్రభుత్వం హై పవర్ కమిటీ వేసింది. దాని వెనుక ఉన్నది ఎవరన్నది సమగ్ర విచారణ జరిపి డబ్బులను రికవరీ కవరీ చేసి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుల తడకగా ఉన్న భూ భారతిని తొలిగించి ధరణి పేరు కొనసాగించాలన్నారు. భూభారతిలో మీ సేవా నిర్వాహకులు, సంబంధిత అధికారులు కుమ్మక్కై కోట్లు కొల్లగొట్టారు. చలానాలు చెల్లించిన రైతులు, కొనుగోలుదారులకు డబ్బు రికవరీకి నోటీసులు ఇవ్వడం కరెక్ట్ కాదు. ఎవరైతే అక్రమాలు చేశారో వారి దగ్గర వసూలు చేసి ఖజానాకు చెల్లించాలన్నారు. భూభారతి స్కాంకు బాధ్యత రెవెన్యూ మంత్రి బాధ్యత వహించాలన్నారు.

### అమాయకులకు అండగా ఉంటాం

పోరాడి సాధించయకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని ప్రభుత్వం చూస్తోంది. ఎమ్మెల్యేలు కడియం, నాయినిఅబశ్రీశ్రీ కలిసి రద్దుకు కుట్ర

## సంపాదకీయం

మంగళవారం 13-01-2026

# వ్యవసాయానికి సాంకేతిక సాయం

వరుణుడి కరుణ, పెద్దల సూచనలు, ఆరుగాలం శ్రమించడం-శతాబ్దాలుగా మన వ్యవసాయాన్ని నడిపిస్తున్న సూత్రాలివి. కానీ నేడు అత్యాధునిక యంత్రాలు, డ్రోన్లు, భూసారాన్నీ తేమనూ లెక్కగట్టే సెన్సర్లు, కృత్రిమ మేధ అన్నదాతలకు అడుగడుగునా తోడ్పడుతూ సేద్యాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నాయి. దీన్నే వ్యవసాయ సాంకేతిక(అగ్రిటెక్) విప్లవం అంటున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు, విస్తృత మార్కెట్ సాధించడానికి ఇది తోడ్పడుతోంది. ఈ ఫలాలను అందుకునేలా ప్రతి రైతుకూ శిక్షణ ఇవ్వడంతో పాటు సాంకేతిక వసతులను సమకూర్చాల్సి ఉంది.నేడు దేశంలో వ్యవసాయం కేవలం విత్తనాలు, భూసారం, వర్షాల మీదే ఆధారపడి లేదు. ఇప్పుడు సేద్యానికి డేటా కూడా కీలకమవుతోంది. సెన్సర్లు నేలలోని తేమ, పోషకాల శాతం వంటి సమాచారాన్ని రైతుకు అందిస్తున్నాయి. పొలం మీద ఎగిరే డ్రోన్లు పంటను ఆశించిన తెగుళ్ల గురించీ, ఎక్కడెక్కడ నీరు పెట్టాలనేదాని గురించీ తెలియజేస్తున్నాయి. మొబైల్ యాప్స్ సేద్యానికి సాధనాలయ్యాయి. ఎరువులు, క్రిమి నాశనులను ఎప్పుడు ఏ మోతాదులో వాడాలి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పుడు ఏ పంటలు వేయాలనే అంశాలను శాస్త్రీయంగా బేరీజు వేసి నిర్ణయాలు తీసుకునే అవకాశం అన్నదాతల ముంగిటకొచ్చింది. ఇలాంటి ఆధునిక సాంకేతిక విధానాలు సేద్యాన్ని లాభసాటిగా, ప్రకృతిహితంగా మారుస్తున్నాయి. ఈ నూతన సేద్య సాంకేతికతలు చిన్న, మధ్యతరహా రైతులకు సైతం అందుబాటులో ఉండేలా చూడటం తక్షణావసరం. ఖరీదైన డ్రోన్లు, కోత యంత్రాలు, సెన్సర్లను కొనే స్తోమత అందరికీ ఉండదు. కాబట్టి వాటిని గ్రామస్థాయిలోనో, లేదంటే కొన్ని గ్రామాలవారు కలిసి సమకూర్చుకోవడం ఉత్తమం. కమ్యూనిటీ కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా డ్రోన్లు, భూసార పరీక్ష కిట్‌లు, మందు చల్లే యంత్రాలు వంటి వాటిని రైతులకు అద్దెకు ఇవ్వవచ్చు.

ప్రభుత్వాల బాధ్యత ఇదీ!

ఆధునిక డిజిటల్ సేద్యం చేయడానికి అవసరమైన భాషాపరమైన, విద్యాపరమైన నైపుణ్యాలు మన రైతులందరికీ ఉండవు. చిన్న, సన్నకారు రైతులకు డిజిటల్ సాక్షరత ఉండకపోవచ్చు. మొబైల్ యాప్స్‌లో ఆంగ్లంలో వచ్చే సందేశాలను వారు అర్థం చేసుకోవడం కష్టమే. కాబట్టి, స్థానిక భాషల్లో ఆ సందేశాలు వచ్చేలా చూడాలి. సంక్లిష్టమైన గణాంకాలతో కాకుండా రంగులూ చిత్రాలతో రైతులకు సమాచారం అందించాలి. ఉదాహరణకు, పంటలు ఎండిపోతున్న పొలాలను ఎరుపు రంగులో, పంటలు ఏపుగా పెరుగుతుంటే హరిత వర్ణంలో చూపాలి. ఇలాంటి చిత్రాలు రైతులకు సులువుగా అర్థమవుతాయి. డ్రోన్లు, డిజిటల్ సాధనాలను వినియోగించడంలో రైతులకు సాంకేతిక శిక్షణ ఇవ్వాలి. వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక వాలంటీర్లు మార్గదర్శకులుగా, అగ్రిటెక్ సహాయకులుగా ఈ బాధ్యతను తీసుకోవాలి. వారు పొలాలకు వెళ్లి, అక్కడ డిజిటల్ సాధనాలను ఉపయోగించడమెలా, మొబైల్ తదితర మార్గాల్లో అందే సమాచారాన్ని అర్థం చేసుకోవడమెలా అన్నది రైతులకు నేర్పాలి. కర్షకులకు ఆధునిక సేద్య రీతులపై అవగాహన ఏర్పడి ఆత్మవిశ్వాసం కలిగితే, ఇక వారంతటవారే స్మార్ట్ సేద్యాన్ని చేపడతారు. గ్రామాల్లో అరకొర ఇంటర్నెట్ అనుసంధానత, మొబైల్ టవర్ల కొరత, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు డేటా ప్రవాహాన్ని అడ్డుకుని అగ్రిటెక్ విప్లవానికి అడ్డంకులుగా పరిణమిస్తాయి. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు ఈ లోపాలను సరిదిద్దాలి. డ్రోన్లు, సెన్సర్ల మరమ్మతు సౌకర్యాలను స్థానికంగానే అందించాలి. ఈ విధంగా ఆధునిక డిజిటల్ సాంకేతికతలనూ పరికరాలనూ రైతులు సమర్థంగా ఉపయోగించగలిగినప్పుడు వారి ఆదాయాలు ఎంతో మెరుగుపడతాయి.మండల, జిల్లాస్థాయుల్లో అగ్రిటెక్ కేంద్రాలను ఏర్పాటుచేసి, వాటి ద్వారా డ్రోన్లు, భూసార పరీక్ష ల్యాబ్‌లు, స్మార్ట్ సేద్య సాధనాలను అద్దెకు ఇచ్చే ఏర్పాట్లు చేయడం ప్రభుత్వాల బాధ్యత. వీటిని సమర్థంగా ఉపయోగించి ఆశించిన ఫలితాలను సాధించగలిగేలా రైతులకు నైపుణ్యాభివృద్ధి కోర్సులను అందించాలి. వారిలో కొంతమంది అగ్రిటెక్ నిపుణులుగా ఎదిగి తోటి రైతులకు తోడ్పడగలుగుతారు. అన్నదాతలు డిజిటల్ సేద్య సాధనాలను కొనడానికీ, అద్దెకు తీసుకోవడానికీ బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా రుణాలు అందించడం ముఖ్యం. స్మార్ట్ సేద్య సాధనాలు, సౌర పంపులు, ఆటోమేటిక్ స్ప్రేయర్ల కొనుగోలుకు ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాలి. ఈ కార్యక్రమాల్లో బీమా కంపెనీల భాగస్వామ్యం ఎంతో కీలకం. అన్ని కంపెనీల పరికరాలు నిర్దేశిత ప్రమాణాలను పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పరస్పరం అనుసంధానం కాని, డేటాను పంచుకోని సాధనాలతో రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు సరికదా, నష్టమే జరుగుతుంది. కాబట్టి, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ... టెక్నాలజీ చిన్న, సన్నకారు రైతులకు కూడా మంచి నేస్తమనే నమ్మకాన్ని కలిగించాలి.

యువతరాన్ని ఆకర్షించాలంటే...

దేశ జనాభాలో సగంమందికి ఇప్పటికీ వ్యవసాయమే జీవనాధారం. నూతన సాంకేతికతలు తెస్తున్న మార్పులను మన రైతులు అందిపుచ్చుకోగలిగితేనే దేశానికి దివ్యమైన భవిష్యత్తు ఉంటుంది. భారతీయ రైతు సంప్రదాయ విజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతలతో సమర్థంగా మేళవించగలగాలి. తద్వారా సాధారణ రైతుగా మిగిలిపోకుండా నవీకరణ సాధకుడిగా రూపాంతరం చెందగలుగుతాడు. సస్య సంరక్షణ, అధిక దిగుబడులను ఆధునిక సాంకేతికతలతో కచ్చితంగా అంచనా వేసి, పక్కాగా సాధించగల లక్ష్యలుగా మార్చుకోవాలి. అలా చేసినప్పుడే యువత సేద్యంవైపు ఆకర్షితమవుతుంది. ఆధునిక సాంకేతికతలతో సేద్యం లాభసాటిగా ఉంటుందనే భరోసా ఏర్పడితే యువతీ యువకులు ఉపాధి కోసం పట్టణాలు, నగరాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే ఉంటూ తమ జీవితాలను సుసంపన్నం చేసుకోగలుగుతారు. పొలం మీద ఎగురుతున్న డ్రోన్, మొబైల్ ఫోన్‌లో పంట తీరును పరిశీలిస్తున్న రైతు నిత్య దృశ్యాలైనప్పుడు- గ్రామీణ అభ్యుదయం తప్పక సిద్ధిస్తుంది. భారతీయ వ్యవసాయం స్వావలంబన సాధిస్తుంది. అటువంటి స్మార్ట్ సేద్యం దిశగా భారతీయ రైతు స్థిరంగా వడివడిగా ముందడుగు వేస్తాడని ఆశిద్దాం.

# దేశభక్తికి ప్రతిరూపం

న్యూఢిల్లీ,స్వతంత్ర భారత రెండవ ప్రధాన మంత్రి, పరమ దేశభక్తుడు, అద్వితీయ దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి 11 జనవరి 1966న ఉజ్బెకిస్థాన్, రష్యాలో ఉదయం తుది శ్వాస విడిచారు. 1965 ఇండో-పాక్ యుద్ధం తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించేలా ప్రయత్నాల్లో భాగంగా తాష్కంట్ ఒప్పందంలో సంతకం చేయడానికి వెళ్లిన లాల్ బహదూర్ శాస్త్రీ అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించం, మరణానంతరం పోస్టార్టమ్ కూడా చేయకపోవడం, గుండె పోటుతో మరణించారని అధికారిక ప్రకటన చేయడం గత 60 ఏండ్లుగా వారి మరణం వీడని మిస్టరీగానే మిగిలి పోవడం విచారకరం.జై జవాన్; జై కిసాన్ అనబడే అత్యంత శక్తివంతమైన, అవసరమైన నిత్య నినాదాన్ని ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి దేశాభివృద్ధిలో రైతులు, సైనికుల పాత్రను నొక్కివక్కానించారు. అపరిమిత అంకితభావం, నైతిక ప్రవర్తన, నీతివంతమైన పాలన, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రధాని పదవి ఇన్నప్పటికీ అత్యంత సరసమైన జీవన విధానాన్ని కొనసాగించడం, దేశ భద్రతపై పట్టు సా ధించి భరతమాత ముద్దు బిడ్డగా చరిత్రలో నిలిచారు. 1965లో జ రిగిన ఇండో-పాక్ యుద్ధంలో శాస్త్రి చూపిన తెగువ, భారత్ను యు ద్ధంలో విజేతగా నిలిపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రధానిగా శాస్త్రి ప్రతిభగల పాలన విధానాలు దేశానికి రాజకీయ, ఆర్థిక పునాదులను పటిష్ట పరిచారు.యూపీ, ముగల్సరాయ్ నగరంలోని ఒక సాధారణ కుటుంబంలో 02 అక్టోబర్ 1904న జన్మించిన లాల్ బహదూర్ కాశీ వి ద్యాపీఠ్ ప్రాంగణంలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొంటూ మహాత్మా గాంధీతో దగ్గర అయ్యారు. చదువుకున్న సమయంలోనే లాల్ బహదూర్ చూపిన ప్రతిభను మెచ్చి శాస్త్రి అనే మేధావిగా బిరుదును పొందారు. స్వతంత్ర భారత ప్రభుత్వంలో రైల్వే/విదేశాంగ/హోమ్ లాంటి మంత్రి పదవులను నిర్వహించి తన పాలనాదక్షతను రుచి చూపి 2వ ప్రధాన మంత్రిగా 1964-66 మధ్య సేవలు అందిస్తూ అకాల మరణం చెందారు. శాస్త్రీ గారి అకాల, అనుమానాస్పద మరణం నాటి దేశానికి తీరని వేదనను మిగిల్చిం ది.అజాతశత్రువు, అలుపెరుగని సేవకుడు, నీతి నిజాయితీకి మారుపేరు, నిత్య కృషీవలుడు, ఆలోచనపరమైన ముందు చూపు, ఆధునిక భారత నిర్మాణంలో



కీలక పాత్ర పోషించిన దేశ భక్తిపరుడి 59వ వర్ధంతి సందర్భంగా శాస్త్రి స్మారక విజయ్ ఘాట్ సాక్ష గా హృదయపూర్వక నివాళులు అర్పిద్దాం. శాస్త్రి గారి సేవలకు గుర్తింపుగా మ రణా నం తరం 1966లో భారత రత్న పౌర పురస్కారం కూడా ఇవ్వడం సముచితంగా ఉన్నది. లాల్ బహదూర్ శాస్త్రీ జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలవాలని, దేశ పౌర సమాజానికి దారిదీపం కావాలని కోరుకుందాం.

## బంగ్లాలో ఆగని దాడులు

ఢాకా,కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని 19 ఏళ్ల జై మహాపాత్రపై అమిరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# మూసీ మురికి వదలాల్సిందే!



హైదరాబాద్,విశ్వనగరం హైదరాబాద్ నగరానికి మణిహారమైన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో ముందుకు సాగడం ముదావహము. ఎంతో ఘనమైన చరిత్ర గల మూసీ దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతూ మురికికూపంగా మారిన వేళ నదికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో బృహత్ ప్రణాళికలను రూపొందించింది. మొదటి దశలో జాతిపిత మహాత్మా గాంధీ బాపుఘాట్ వరకు గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయనున్నట్టు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటించడంతో ప్రజలతో పాటు పర్యావరణ వేత్తల్లో మూసీ పునర్వైభవంపై ఆశలు చిగురించాయి. మూసీ ప్రక్షళనకు గత ప్రభుత్వాలు కూడా పలు సందర్భాల్లో చర్యలు తీసుకున్నా ఎప్పటికప్పుడు ఆటంకాలతో పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మిగిలిపోవడంతో ప్రస్తుత ప్రభుత్వ ప్రకటనతో త్వరలో మూసీ పరివాహ ప్రాంతాల్లో ఆహ్లాదరకమైన వాతావరణం ఏర్పడుతుందని ప్రజలు ఆకాంక్షస్తున్నారు.మురికికూపంగా మారిన మూసీ నది ప్రక్షళన కోసం పర్యావరణ వేత్తలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని వనమూలికలకు నిలయమైన అనంతగిరి కొండల్లో పుట్టి ప్రవహించే మూసీ నది నీటిని తాగితే రోగాలు నయమవుతాయని గతంలో భావించగా, ఇప్పుడు మూసీ జలంతో పరిసరాల ప్రజలు రోగాల బారిన పడడం విచారకరం. అనంతగిరి కొండల నుండి ప్రారంభమై దాదాపు 267 కిలో మీటర్ల మేర ప్రయాణించి నల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. హైదరాబాద్ నగరంలోని లంగర్ హౌస్ ప్రాంతంలో ఈసీ, మూసా కలిసి మూసీ నదిగా ప్రయాణిస్తుంది. ప్రముఖ ఇక్ష్వకుల వంశానికి చెందిన ముచుకుందుడనే రాజు రుషిగా మారిన అనంతరం ఆయన పేరు మీదనే ముచికుంద నది ఏర్పడిందని, అనంతరం అది మూసీగా మారిందనే కథనాలు కూడా ఉన్నాయి. మూసీ నది ప్రాశస్త్యం గురించి ప్రముఖ రచయిత ఏనుగుల వీరస్వామి తన 'కాశీ యాత్ర చరిత్ర'లో ప్రస్తావిస్తూ ఈ నదిపై బ్రిటీష్ ప్రభుత్వం నిర్మించిన వంతెనపై ఒకేసారి ఏనుగులు నడిచినా చెక్కుచెదరకుండా ఉండేదని మూసీ వంతెన పటిష్టతను తెలియజేశారు. నది, జలం పుష్కలంగా ఉన్న ప్రాంతాలు నివాసానికి అనుకూలంగా ఉంటాయనే భావనతో మూసీ నది దక్షణాన ప్రస్తుత పాతబస్తీలో గతంలోనే తెలుగు వారితో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు స్థిరపడడంతో ఇప్పటికీ అక్కడి ప్రాంతాలు ఒక మినీ ఇండియాగా కనిపిస్తాయి.ఘన చరిత్ర, నాగరికత కలిగిన మూసీ నది పరివాహంలో దాదాపు లక్ష ఎకరాల వరకు భూమి సాగయ్యేది. హైదరాబాద్ నగరానికి ప్రధాన జల వనరుగా ఉండేది. మూసీ పరివాహకంలో గతంలో అరుదైన చందమామ రకంతోపాటు 25 రకాల చేపలు జీవించేవి. 1908 సెప్టెంబర్ 26,27,28 తేదీల్లో మూసీకి భారీ వరదలు రావడంతో దాదాపు 15 వేల మంది వరకు చనిపోయారు. సుమారు 80 వేల మంది నిరాశ్రయులయ్యారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకంలో గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలను అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించింది. తర్వాత 1930, 1954, 1970, 2000, 2016, 2020, 2023 సంవత్సరాల్లో కూడా భారీ వర్షాలతో మూసీకి వరదలు వచ్చి నష్టం జరిగింది. గ్రేటర్ నగరంలో దాదాపు 70 కిలోమీటర్లకు పైగా ప్రవహించే మూసీ 400 ఏళ్ల చరిత్ర గల హైదరాబాద్ ఆధునీకరణలో భాగంగా కబ్జాలకు గురవుతూ, పారిశ్రామిక వ్యర్థాలతో మురికికూపంగా మారిపోయి ప్రపంచవ్యాప్తంగా అత్యంతం కలుషితమైన నదుల్లో 22వ స్థానం దక్కించుకోవడం దురదృష్టకరం. గ్రేటర్ హైదరాబాద్ లో మురికిగా మారుతున్న మూసీ శివారు ప్రాంతాలతో పాటు నల్గొండ జిల్లాలోని ప్రాంతాలకు ప్రవహించే సమయానికి అత్యంత ప్రమాదకరంగా మారిపోవడంతో గ్రామీణ ప్రజలు నగరం నుంచి వస్తున్న విషతుల్యమైన కాలుష్యంతో ఇబ్బందులు పడడం విచారకరం.చారిత్రాత్మకమైన మూసీ నది సుందరీకరణ, ప్రక్షళన కోసం నిజాం కాలం నుండి ప్రారంభమైన ప్రయత్నాలు ప్రస్తుతం వరకు కొనసాగుతున్నాయి. చివరి నిజాం హయాంలోనే మూసీ సుందరీకరణకు బీజం పడి ఆ కాలంలోనే నది పరివాహక ప్రాంతాల్లో 14 చోట్ల ఆహ్లాదకరమైన పార్కులను నిర్మించారు. నిజాం కాలం అనంతరం మూసీ ఆక్రమణలకు అడ్డులేక పోయింది. 1997లో తెలుగుదేశం ప్రభుత్వం నందనవందనం పేరుతో మూసీ సుందరీకరణ కోసం బాపుఘాట్ నుండి నాగోలు వరకు అభివృద్ధి పనులు చేపట్టినా 2001లో ఆగిపోయంది. 2005లో వైఎస్ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'సేవ్ మూసీ' పేరిట రూ.330 కోట్లు మంజూరు చేసినా 2013 వరకు ముందడుగు పడలేదు. 2013లో నాలుగు ఎస్టీపీలు అందుబాటులోకి వచ్చాయి. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 2017లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 115 కిలోమీటర్ల పరీవాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.16 వేల కోట్లతో అంచనాలు రూపొందించి కొన్ని చోట్ల వాకింగ్ ట్రాకులు, పార్కులు, జిమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు మురుగనీటి శుద్ధి కేంద్రాలను నిర్మించినా అక్కడ నిర్వహణ లోపంతో పాటు నాటి ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకోకపోవడంతో మూసీ ప్రక్షళన పట్టాలెక్కలేదు.తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూసీ అభివృద్ధి కోసం అడుగులేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షళన కోసం రూ.1,500 కోట్లు కేటాయించింది. మూసీ పునర్జీవన ప్రాజెక్టులో భాగంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మెయిన్ హార్ట్ ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకొని, మొదటి దశలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నుండి బాపూఘాట్ వరకు గాంధీ సరోవర్ పేరుతో 21 కిలోమీటర పనులను మార్చి నెలాఖరు నాటి కి ప్రారంభించి రేండేళ్లలో పూర్తి చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు ఏడీబీ రూ.4.1 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. బాపుఘాట్ గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంతో పాటు ఆయన మార్గదర్శక బోధనలకు అనుగుణంగా మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన డీపీఆర్ ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షళనపై గట్టి సంకల్పంతో ఉన్నారు. రాబోయే రెండేళ్లలో రూ.7 వేల కోట్లతో గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్టు అసెంబ్లీ వేదికగా చెప్పారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నా ర్సింగ్, బాపుఘాట్, చార్మినార్, చాదర్‌ఘాట్, నాగోల్ జంక్షన్ల వద్ద ట్రంపెట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. మూసీ నదిలో కబ్జాలపై కఠినంగా ఉన్న ప్రభుత్వం ఇప్పటికే 'హైడ్రా' చే కొన్ని కట్టడాలు కూల్చివేసిన ప్రభుత్వం ఎంతటివారినైనా వదిలేదని లేదని హెచ్చరించింది. అదే సమయంలో పేద ప్రజలు కూల్చివేతలతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వారికి పునరావాసం ఏర్పాటు చేస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగవంతంగా తీసుకుంటున్న పలు చర్యలతో మూసీ నది ప్రక్షళన, సుందరీకరణపై ప్రజలు ఎంతో ఆశాదృక్పథంతో ఉన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం నీటి వనరులను పరిరక్షించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ ప్రపంచ నదుల దినోత్సవం నిర్వహిస్తారు. రాబోయే నదుల దినోత్సవం నాటికి మూసీ ప్రక్షళన గాడిలో పడితే ప్రజల్లో ఆశలు రెట్టింపవుతాయి. లండన్‌లో థేమ్స్ నది, సియోల్‌లో చియోంగ్ జియోన్ నది కూడా మూసీ నది వలే మురికితో ప్రమాదకరంగా మారిన దశలో వాటిని ప్రక్షళించగా ఇప్పుడవి ఆహ్లాదకరమైన వాతావరణంతో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మన దేశంలో కూడా గంగా, సబర్మతి, యమున, ములముత, భగల్‌పూర్ వంటి నదులను సుందరీకరించారు. ఇదే తరహాలో మూసీ నది ప్రక్షళన పూర్తి చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.బృహత్ నగరంగా విస్తరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ అవసరాలతో పాటు పరివాహక ప్రాంతాల్లో పచ్చని పంటల కోసం మూసీ నది పునర్జీవనం ఆవశ్యకత ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ ప్రక్షళన కోసం ప్రయత్నించింది. ఆ సమయంలోనే ప్రస్తుత కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ పాదయాత్రలో భాగంగా మూసీ సుందరీకరణ కోసం డిమాండ్ చేస్తూ ఆ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా ప్రమాదకరంగా మారిన మూసీ ప్రక్షళన, అభివృద్ధి కోసం పార్టీలన్నీ కలిసి రావాలని ప్రజలు, పర్యాటకవేత్తలు కోరుతున్నారు. మూసీ సుందరీకరణ కోసం ప్రభుత్వం వేగవంతమైన చర్యలతో ముందుకొస్తుండడంతో మూసీ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని అందరూ ఆశిస్తున్నారు.

# అలాస్కా టూర్‌కు వెళ్లిన విద్యార్థి అదృశ్యం

గుంటూరు,గుంటూరుకు చెందిన హరి కృష్ణారెడ్డి కరసాని అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో అదృశ్యమవడం కలకలం రేపుతోంది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలని వెళ్లిన తెలుగు విద్యార్థి కనిపించకుండా పోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా అద్దంకికి చెందిన హరి కృష్ణారెడ్డి హ్యూస్టన్‌లో ఉంటున్నారు. క్రిస్మస్ సెలవులు రావడంతో అలాస్కాకు వెళ్లాలని అనుకున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 22న ఒంటరిగానే హరి అలాస్కా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. డెనాలి సమీపంలోని ఓ హోటల్‌లో బస చేశారు. తాను అలాస్కా పర్యటనకు వెళ్తున్నానని.. జనవరి 3 లేదా 4న తిరిగి వస్తానని తన రూమ్మేట్స్‌కు చెప్పారు. ఒంటరిగా అలాస్కా వెళ్లిన తెలుగు విద్యార్థి.. డిసెంబర్ 30న తన స్నేహితులతో చివరిసారిగా మాట్లాడారు. డిసెంబర్ 31 నుంచి అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 31నే హరి హోటల్ నుంచి చెక్ అవుట్ అయినట్లు సమాచారం. హరికి డ్రైవింగ్ రాకపోవడంతో ఎక్కడి వెళ్లినా క్యాబ్ సర్వీస్‌ను ఉపయోగిస్తుంటారు. లేదా స్థానిక రవాణాపైనే ఆధారపడాల్సి వచ్చేది. ఈ క్రమంలో డిసెంబర్ 31న హోటల్ నుంచి బయటకు వచ్చిన హరి.. క్యాబ్ సర్వీస్ వాడినట్లు తెలుస్తోంది. దీంతో హరి ఆ క్యాబ్‌లో ఎక్కడికి వెళ్లారు?.. క్యాబ్ డ్రైవర్ ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ కేసులో హరి క్రెడిట్ కార్డ్ లావాదేవీలు కూడా కీలకంగా మారాయి. వారం రోజులుగా హరి కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. హరి గురించి ఎలాంటి సమాచారం లేకపోవడం, ఫోన్ కలవకపోవడంతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివిటీ ఆగిపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. అమెరికాలోని స్థానిక పోలీసులు, తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు.. హరి కోసం గాలిస్తున్నారు. 'ఒకవైపు తీవ్రమైన మంచు తుఫాన్, మరోవైపు మైనస్ 40 డిగ్రీల చలి.. ఈ పరిస్థితుల్లో హరి క్షేమంగా తిరిగి రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాం' అని ఆయన స్నేహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక.. అలాస్కాలో ఉష్ణోగ్రతలు మైనస్ 40 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పడిపోయాయి. ఇలాంటి వాతావరణంలో కొన్ని నిమిషాల పాటు బయట ఉన్నా శరీరం గడ్డకట్టడం, హైపోథెర్మియా వంటి ప్రాణాంతక స్థితికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా అలాంటి ప్రదేశంలో సరైన నెట్‌వర్క్ ఉండదు. ఇటువంటి పరిస్థితుల్లో ఒంటరిగా ప్రయాణిస్తే సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక ఇతరుల సహాయం కోరడం కూడా కష్టతరంగా మారే అవకాశం ఉంటుంది. హరి అదృశ్య ఘటన విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఒక హెచ్చరికగా మారింది. ముఖ్యంగా చలి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, ఒంటరి ప్రయాణాలు చేయవద్దని, ఎప్పటికప్పుడు కుటుంబసభ్యులకు లోకేషన్లు షేర్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

న్యూఢిల్లీ, స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్గ÷నీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

తిరువనంతపురం, కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేస్సు ÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు.

## నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

అమరావతి, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండటంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో అనూహ్యంగా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 30 మెడికల్ క్యాంపులు...

మేడారం: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

50 పడకల ప్రధాన ఆసుపత్రి..

జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ఉ మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు.

# మనం సాధిస్తున్న ప్రగతి ఇదేనా?



హైదరాబాద్,పరిణామక్రమంలోభాగంగా ప్రకృతితో సహజీవనం నుండి యాంత్రికజీవనం వరకు, మానవత్వం నుండి స్వార్థం వరకు, దావఖానలు లేని కాలంనుండి అవి లేకుంటే మనిషి బ్రతకలేని పరిస్థితి వరకు,మానవజీవితం సగటున వందనుండి అరవై ఏళ్ళవరకు,ఉమ్మడి కుటుంబాలనుండి వ్యష్టి కుటుంబాలవరకు పరిణితి చెందుతూ,నేటి ఈ సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువు నున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతూ,శాస్త్ర,సాంకేతికరంగాలలో అభివృద్ధి శరవేగంతో పరుగులుపెడుతునప్పటికి పేదవాడి కడుపును మాత్రం నింపలేక పోతున్నదన్నది నిజం. ప్రస్తుతసమాజంలో ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవు తున్నాడే తప్పా ! పేదవాడుమాత్రం ఆ అదృష్టాన్ని నోచుకోలేక మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నాడన్నది ముమ్మాటికీ వాస్తవం.అత్యధికశాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి,ఎలాంటి కృత్రిమ రసాయనిక ఎరువులు వాడకుండా ఆహారపంటలనే పండిస్తూ ఎంతో ఆరోగ్యాంగా ఉండేవారు.కానీ నేడు సాధిస్తున్న ప్రగతిలోభాగంగా వివిధ కార్పొరేటుసంస్థలు వ్యవసాయంపైన వ్యాపారంచేయడం మెదలుపెట్టి అధికలాభాలను పొందడానికి,చల్లని బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి,వివిధరకాల పద్ధతులతో కూలీలనుపయోగించుకుంటూ అన్నిరకాల ఆహారపదార్థాలను పండిస్తూ,అధికధరలకు అమ్ముతున్నారు. ప్రస్తుతపరిస్థితులలో గ్రామాలలోనున్న సన్నకారు రైతులుకూడా వారికున్న ఒకటిరెండు ఎకరాలలో ఆహారపంటలను గాకుండా వాణిజ్యపంటలు పండించడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారన డంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.అయినప్పటికీ వారికీ లాభాలురాకపోగా నష్టాలఊబిలో చిక్కుకోని రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలను వివిధ మధ్యమాలలో అప్పుడప్పుడు చూస్తూనే ఉంటాము.దీనికిగల కారణాలెన్నో ఉన్నప్పటికి.ప్రస్తుత పరిస్థితులలో ఒకరైతు పంటపండించాలంటే ఎంతోఖర్చుతో కూడుకొని ఉంటుంది గతంలో వలే పాడిపశువులు కనుమరుగైపోయి,వివిధ యంత్రాల సహాయంతో నేలను చదునుచేసి, రసాయనాలతో కూడిన విత్తనాలను అధికధరతో విక్రయించి,అధిక దిగుబడి నిమిత్తం క్రిమి రసాయనిక ఎరువులు,మందులు వాడి పంటను పండించడం జరుగుతుంది.చివరికి అతివృష్టి,అనావృష్టి జరగకపోతే ఎంతోకొంత పంట దిగుబడి వచ్చినప్పటికీ దానికి సరైన గిట్టుబాటు ధర దొరకకపోవడం,పల్లెలలో సన్నకారు రైతులు మెదటి నుండి ఆర్థిక వెసులుబాటుకై దళారులపై ఆధారపడి,అధిక వడ్డీలకు అప్పులుజేసి చివరికి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి నానవస్థలు పడటం జరుగుతుంది.ఇదిలా ఉంటే మార్కెట్ లలో లభించే ఆకుకూరలు,కూరగాయలు,పలురకాల ఆహారపంటలను వివిధ రసాయనిక మందులు వాడి పండించడం మూలంగా అందులోని నాణ్యత, పోషకారం కోల్పోయి,వివిధ అనారోగ్య పరిస్థితులకు ఊతమిస్తుందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.చివరికి పలురకాల పండ్లను సైతం కాయలుగా ఉన్నపుడే కోసి,నిగనిగలాడే తాజారంగు రావడానికి,పండ్లుగా మారడానికి కార్బైడ్ లాంటి పదార్థాలను వాడి మార్కెట్ లోకి తెస్తే,విక్రయదారులు వాటిని తిని వివిధరోగాల బారినపడి ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. గతంలో ఎలాంటి ఆధునాతనమైన వైద్యసౌకర్యాలు లేనప్పుడు సగటు మానవుడు వంద ఏండ్లకుపైగా జీవించేవారు.కానీ నేటి శాస్త్ర, సాంకేతికాభివృద్ధిలో ఎన్నో వైద్యాలయాలు వెలసిన బీపి,షుగర్,గుండే సంబంధిత రోగాలు మరియు క్యాన్సర్ లాంటి వ్యాధులతో జనాలు కిక్కిరిసిపోయి అర్ధాయుష్షుకే పరిమితమవుతున్నారంటే కారణం అది నేడు మనం సాధిస్తున్న ప్రగతియేనని చెప్పకతప్పని పరిస్థితి.పెద్దపెద్ద నగరాలు,పట్టణాలకు చెందిన పెద్దపెద్ద వ్యాపారస్తులు పల్లెలకు వచ్చి వ్యవసాయ భూములను కొని లేదా కాంట్రాక్టు పద్ధతిలో కూలీల సహాయంతో ఆహారపంటలను పండించి వ్యాపారాలు చేస్తూ లాభాలను గడిస్తుంటే, వాటిని పండించే రైతులు నగరాలకు,పట్టణాలకు వలసలు వెళ్ళి,పొట్టకూటికై వ్యవసాయేతరపనులు చేసుకుంటూ అధిక డబ్బువెచ్చించి పండ్లు,కూరగాయలు,ఆహారధాన్యాలు కొనడం జరుగుతుంది.కేవలం ఆహారపదార్థాలే గాకుండా పాలు, నీళ్ళు, నూనెలు అన్నీ కల్తీమయమై చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు.పాతికవయస్సు రాగానే విభిన్న వ్యాధులతో బాధపడే పరిస్థితులు దాపురించాయిప్పుడు.దానికితోడు ధ్వని కాలుష్యం,వాయుకాలుష్యం, జల కాలుష్యాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం, పాలిథీన్ కవర్స్ వాడకం ఎక్కువైంది. దేశంలో అభివృద్ధి అనే నెపంతో అటవీ వినాశనానికి దారితీయడం, తయారీరంగంలో ముందుకుసాగడానికి ఎన్నో కంపెనీలకు అవకాశాలిచ్చి గ్లోబల్ వార్మింగ్ కు కారకులవుతున్నారన్నది వాస్తవం. మానవ సంబంధాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. మనుషులు యాంత్రిక జీవనానికి అలవాటుపడి ప్రేమ,వాత్సల్యం,అనురాగం అనే మాటలకు అర్థాలు తెలియకుండా తయారవుతున్నారు.మానవ సంబంధాలకంటే ఆర్థిక పరమైన సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది.చివరికి నేరుగా పలుకరింపులే కరువై సామజికమాధ్యమాలను వాడటం జరుగుతుంది.పాలక వర్గానికొస్తే 'మసిపూసి మారేడుకాయ చేసేటట్లుగా 'గద్దెనెక్కేదాక ఎన్నో కట్టుకథలు చెప్పి,తీరా గద్దెనెక్కాగా కథలుగానే మార్చే తంతు కొనసాగుతుంది.నిమ్న వర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలను కాపాడవలసిన ప్రభుత్వా లు లెక్కలకే పరిమితమై ఆచరణలో అంతగా ప్రాధాన్యతనివ్వకపోగా అధికార,ప్రతిపక్ష పార్టీలు ఒకరిపైమరొకరు భూతులు తిట్టుకుంటూ కక్ష్యసాధింపు చర్యలకు ప్రాధాన్యత నిస్తూ,గోడమీద పిల్లిలా వ్యవరిస్తూ నూతనపోకడకు దారితిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో భారత సంస్కృతీ, సాంప్రదాయాలలో విశిష్ట స్థానం ఉండేది. ఉదాహరణకు పాశ్చాత్త దేశ స్త్రీలు మనదేశాన్ని సందర్శించి నేతన్న నేచిన చీరలను ధరించి భారతీయ స్త్రీలా తయారై సంబరపడుతుంటే, మనవాళ్ళు ఇచ్చే ప్రాధాన్యత క్రమంగా తగ్గుతు పాశ్చాత్తవస్త్రాలను ధరించడానికి మక్కువ చూపుతున్నారు.ఏ దేశానికైనా అభివృద్ధి అనేది అవసరమే కానీ అది సామాన్యమానవుని పురోగతికి దోహదపడాలి.మనం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమం వలన ఏవైనా నష్టాలువాటిల్లుతున్నట్లైతే వాటిని అరికట్టడానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.కానీ దేశంలో ఎన్నో సమస్యలతో ప్రజానీకం అష్టకష్టాలు పడుతున్నారు.వారి గురించి ఆలోచించే నాయకులు కరువవుతున్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు,పేద ప్రజానీకం గురించి ఆలోచించి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి,పారదర్శకంగా అమలుపరిచి వారి సుస్థిర అభివృద్ధికి పాటుపడుతూ,భవిష్యత్ తరాలకు భరోసానిచ్చే కార్యక్రమాలకు పూనుకుంటూ, మార్గదర్శకంగా ఉండాలని,అలాగే సమస్త మానవాళిలో గల మార్పులను అవగతం చేసుకోవాలని కోరుకుందాం.

# దర్యాప్తు సంస్థలు కేంద్రం కీలుబొమ్మలా?

న్యూఢిల్లీ,కేంద్ర ఎన్‌డిఎ ప్రభుత్వం తన ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలచే దాడులు చేయించి అప్రతిష్టపాలు చేయిస్తుందనే ఆరోపణలు గత కొన్నేళ్లుగా ముమ్మరంగా వస్తున్న సంగతి తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలు తమ హద్దులు మీరి ప్రవర్తిస్తున్నాయని హైకోర్టులు, సుప్రీం కోర్టు కూడా మొట్టికాయలు పెట్టినా వాటి వైఖరిలో మార్పు కనిపించడం లేదు. తాజాగా పశ్చిమబెంగాల్‌లో ఈడీ దాడుల నిర్వాకం రాజకీయ ప్రకంపనలను సృష్టిస్తోంది. బెంగాల్ లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ గనుల్లో వందల కోట్ల రూపాయల విలువైన బొగ్గు దొంగతనం జరిగిందని 2020 లో సిబిఐ దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను ఆసరా చేసుకుని మనీలాండరింగ్ జరిగిందన్న వంకతో ఈడీ ఐప్యాక్ (ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ) కార్యాలయంపై దాడులు చేపట్టడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. ఎప్పుడో ఐదేళ్ల క్రితమే దాఖలైన కేసుపై ఇప్పుడు ఆఘమేఘాలపై బెంగాల్ ఎన్నికల ముందు దర్యాప్తు ఎందుకు చేపడుతున్నట్టు ? ఇదే సమయంలో బొగ్గు స్కామ్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రమేయానికి సంబంధించిన ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌లు తన దగ్గర ఉన్నట్టు సాక్షత్తు ముఖ్యమంత్రి మమతా బెనర్జే బహిరంగంగా వెల్లడించినప్పుడు దర్యాప్తునకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు రంగం లోకి దిగడం లేదు? ఇదంతా బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించి అధికార పీఠం దక్కించుకోడానికి కేంద్ర బీజేపీ సర్కారు పన్నుతున్న ఎత్తుగడ గానే భావించవలసి వస్తోంది.ప్రశాంత్ కిశోర్ నేతృత్వం లోని ఐప్యాక్ సంస్థ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఐటీ, ప్రచార బాధ్యతలను చూస్తోంది. రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న తృణమూల్ అభ్యర్థులకు చెందిన పూర్తి వివరాలను రికార్డు చేస్తోంది. అందుకనే ఐప్యాక్ డేటాను కాజేయాలన్నదే ఈడీ లోపయికారీ ఉద్దేశం. ఐప్యాక్ కార్యాలయం పైన, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసం పైనా ఈడీ దాడులు చేపట్టగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు. దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ..కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఐప్యాక్ డిజిటల్ , ఎలక్ట్రానిక్ రికార్డులు, స్టోరేజ్ మీడియా , ఇతర పత్రాలను తమకు అప్పగించేలా చూడాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు ఐప్యాక్‌పై దాడుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న పత్రాలు దుర్వినియోగం కాకుండా ఈడీని నియంత్రించాలని శుక్రవారం (9.1.26)తృణమూల్ కాంగ్రెస్ కూడా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించింది. రానున్న ఎన్నికల కోసం తమ పార్టీ సిద్ధం చేసుకున్న రహస్య రాజకీయ, ప్రచార వ్యూహాలు, అంతర్గత అంచనాలు, ఓటర్ల జాబితాల వివరాలు తదితర అత్యంత సున్నితమైన సమాచారాన్ని ఈడీ స్వాధీనం చేసుకుందని టిఎంసీ పిటిషన్‌లో పేర్కొంది.ఈ పత్రాలకు మనీలాండరింగ్ కేసుకు ఎలాంటి సంబంధం లేదని వివరించింది.ఈ రెండు పిటిషన్లపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరగాల్సి ఉన్నా కోర్టు గదిలో లాయర్ల మధ్య తోపులాటలు, గందరగోళం ఏర్పడడంతో చివరికి జడ్జి శుభ్రాఘోష్ కోర్టును బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. ఈ విచారణ జనవరి 14కి వాయిదా పడింది. ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా ఎన్నికలకు ముందు ఈ దాడులు జరగడం రాజకీయ కక్షగానే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపునకు తమిళనాడు సెన్సార్ బోర్డు



వ్యవహారం తెరపైకి వచ్చింది. టివికె పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ నటించిన 'జన నాయగన్ ' సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో ఆ సినిమా విడుదల వాయిదా పడడం తమిళనాడులో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎన్‌డిఎ ప్రభుత్వం తన రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకుంటున్న సిబిఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల జాబితాలో తాజాగా సెన్సార్‌బోర్డు కూడా చేరడం తీవ్ర ఆక్షపణీయంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ధ్వజమెత్తారు.అంతేకాదు విజయ్‌కు ఆయన మద్దతుగా నిలిచారు. తమిళనాడు కాంగ్రెస్ నేతలు కూడా విజయ్‌కు మద్దతు పలికారు. కరూర్ తొక్కిసలాట కేసుకు సంబంధించి విజయ్‌కు మూడు రోజుల క్రితం సిబిఐ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. మనీలాండరింగ్ చట్టం పరిధి లోకి రాని అంశాలపై ఈడీ కేసులు నమోదు చేయడం, ఆస్తులు జప్తు చేయడంపై గతంలో మద్రాస్ హైకోర్టు ఈడీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పాలకవర్గాల చేతిలో కీలుబొమ్మగా మారి విపక్ష నేతల పైనే ఈడీ దాడులు జరుగుతున్నాయని ఈడీ డొల్లతనాన్ని సాక్షత్తు సుప్రీం కోర్టే గణాంకాల సాక్షగా ఎండగట్టింది. బీజేపీ పాలనలో సిబిఐ, ఈడీ దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 2004లో ఈడీ 112 దాడులు మాత్రమే చేయగా, 2022లో ఈ సంఖ్య 3010 కి అంటే 27 రెట్లు పెరిగింది. మనీలాండరింగ్ కేసుల్లో ఎక్కువశాతం తగిన సాక్షధారాలు ఈడీ సేకరించడంలో విఫలమవుతోందని సుప్రీం కోర్టు గతంలో తీవ్రంగా మందలించింది. అలాగే ఈడీ కేసుల్లో 95 శాతం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో నమోదైనవే కావడం ప్రత్యేకించి గమనించ వలసి ఉంది. బీజేపీ పాలిత రాష్ట్రాలన్నిటి లోనూ నిష్కళంక హరిశ్చంద్రులే ఉన్నట్టు, విపక్ష రాష్ట్రాల పాలకులు అవినీతిపరులైనట్టు ఈదాడులు సాగుతుండడంలో ఆంతర్యం వివాదాస్పదమవుతోంది. 201424 మధ్యకాలంలో మనీలాండరింగ్ చట్టం కింద నమోదైన 5297 కేసుల్లో 40 కేసులు మాత్రమే శిక్షలకు దారి తీశాయని అప్పటి కేంద్ర హోంశాఖ లోక్‌సభకు తెలియజేసింది. దీన్ని బట్టి ఈడీ సాగిస్తున్న దాడులు, దాఖలవుతున్న కేసులు ఎంతవరకు ఫక్కా సాక్షలతో ఉంటున్నాయో ఈడీ విశ్వసనీయతను చాటి చెబుతున్నాయి. అలాగే చాలా కేసుల దర్యాప్తులో ఈడీ తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి.

## చంద్రబాబు అపరభగీరథుడు

అనంతపురం, సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతు న్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు.అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

## పోలవరం –నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం

న్యూఢిల్లీ, రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బ్జడెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం –నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండని కోరారు. పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం –నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హర్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హర్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

## ప్రపంచం మెచ్చేలా అమరావతి నిర్మాణం

విజయవాడ,అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రపంచం మెచ్చే అమరావతిని మళ్లీ నిర్మాణం చేస్తాం.. ఎవరూ ఆపలేరు' అని స్పష్టం చేశారు. అమరావతిని 'ప్రజా రాజధాని'గా పేర్కొంటూ, నదీ పరివాహక ప్రాంతంలోనే నగరాలు అభివృద్ధి చెందుతాయని.. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై, ఢిల్లీ, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయని చంద్రబాబు చెప్పారు.కొంతమందికి ఇది అర్థం కాదన్న సీఎం చంద్రబాబు.. అసూయలకు, విమర్శలకు హద్దులు ఉండవని వైసీపీ అధ్యక్షుడు జగన్ మీద పరోక్ష విమర్శలు చేశారు. 'మొన్న ఆపారు.. ఏమయ్యారో మీరే చూశారు' అంటూ గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని ఆపిన ప్రయత్నాలను ఒక కుట్రగా చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్ర తెలియని వారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతిని దేవతల రాజధాని నుంచి ప్రజా రాజధానిగా మార్చామని, శంకుస్థాపన నాటి నుంచి ఆలయాలు, మసీదులు, చర్చిల నుంచి పవిత్ర మట్టి, జలాలు తెచ్చి పునీతం చేశామని గుర్తుచేశారు. మరో రెండేళ్లలో అమరావతికి రూపు రావడం, విజయవాడ–గుంటూరు–మంగళగిరి–అమరావతి కలిపి దేశంలోనే గ్లోబల్ సిటీగా మార్చడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం పని చేస్తుంటే, తన సంకల్పం స్వర్ణాంధ్రప్రదేశ్– 2047 నాటికి ప్రపంచంలో మొదటి స్థానంలో ఏపీ ఉంటుందని ఆయన ధీమా చాటారు. 'ఇది అన్‌స్టాపబుల్.. ఎవరూ అడ్డుకోలేరు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## బెంగుళూరు వేదికగా జగన్ కుట్రలు

అమరావతి,వైకాపా అధినేత జగన్ బెంగళూరు పర్యటనలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెదేపా నేత యనమల రామకృష్ణుడు అన్నారు. ఏపీపై కుట్రల అమలుకు ఆయన బెంగళూరులో ఆఫీస్ పెట్టారని ఆరోపించారు. బెంగళూరు జగన్ స్వస్థలం కాదు. కానీ.. అక్కడికి పదేపదే వెళ్లడం వెనుక ఆంతర్యమేంటి? బెంగళూరులోనే జగన్ అక్రమ సంపదను దాచిపెట్టారని ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. అక్రమంగా కూడబెట్టిన సంపదను కాపాడుకునేందుకే బెంగళూరు పర్యటనలు చేపడుతున్నారు. జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ వంటి సంస్థలు అక్రమ సంపాదనతో పుట్టినవే' అని యనమల ఆరోపించారు.

# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు..



హైదరాబాద్,సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు పిల్లలు, పెద్దలు గాలి పటాలను ఎగురవేయడానికి ఇష్టపడుతుంటారు. పండక్కు ముందే గాలిపటాలతో సిద్ధంగా ఉంటారు. అయితే ఎంతో సరదాగా ఆడుకునే ఈ ఆటలో చాలా ప్రమాదం పొంచి ఉంది. పండగ వేళల్లో సరదాగా ఆడే ఈ ఆట కొందరి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి. దానికి ప్రధాన కారణం గాలిపటాలు ఎగురవేసేందుకు ఉపయోగించే చైనా మాంజా దారమే. రాష్ట్రంలో ఇటీవల చైనా మాంజాతో గాయపడి పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా చైనా మాంజాతో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక తెలంగాణ ప్రభుత్వం 2016 లోనే రాష్ట్రంలో చైనీస్ మాంజాను నిషేధించింది. కానీ చాలా మంది వ్యాపారస్థులు అక్రమంగా వీటి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. చైనీస్ మాంజాను నైలాన్, సింథటిక్ దారంతో తయారు చేస్తారు. చైనీస్ మాంజాతో పక్షులు, మనుషులు ప్రమాదంలో పడుతున్నారు. ఈ నేపథ్యంలో చైనీస్ మాంజాపై పోలీసుల దాడులు నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా ఉప్పల్ లో మాంజా తగిలి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సాయివర్ధన్ రెడ్డి అనే యువకుడు బైక్ పై వెళ్తుండగా గొంతుకు మాంజా తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడ్ని సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించారు.

మరో ఘటనలో చైనా మాంజా మెడకు చుట్టుకుని సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చైతన్య అనే యువకుడు గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేటకు బైక్ పై వెళ్తుండగా చైనా మాంజా చుట్టుకోవడంతో అతడి చేయి తెగింది. తీవ్ర గాయాలతో విలవిలలాడుతున్న చైతన్యను స్థానికులు హస్పటల్ కు తరలించారు స్థానికులు. ఇక మరో ఘటనలో నల్గొండ జిల్లా తిరుమలగిరికి చెందిన సభావల్ మధు హైదరాబాద్ నుంచి తిరుమలగిరికి బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో సాగర్ హైవేపై మాల్ మార్కెట్లో విద్యుత్ స్తంభానికి వేలాడుతున్న చైనా మాంజా చేతి వేళ్లకు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దాంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. మరోవైపు చైనీస్ మాంజా వినియోగంపై హైదరాబాద్ సిటీ పోలీసుల దాడులు నిర్వహిస్తున్నారు. చైనీస్ మాంజాపై తనిఖీలు ముమ్మరం చేయడంతో వ్యాపారులు ఆన్‌లైన్ బాట పట్టినట్లు మా దృష్టికి వచ్చిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఇటీవల తెలిపారు. ఈ-కామర్స్ వెబ్ సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే విక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఆన్ లైన్ లో నిషేధిత మాంజా కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని సూచనలు చేశారు.

# మిషన్ 2026 : కమ్యూనిస్టు కోటకు కాషాయం గురి

న్యూఢిల్లీ,బీజేపీలో ఆత్మ విశ్వాసం బాగా పెరిగింది. బీహార్ లో వరసగా రెండోసారి అధికారంలోకి రావడమే కాదు ఏకంగా బంపర్ విక్టరీని కొట్టడం ఉత్సాహాన్ని ఇచ్చింది. అంతే కాదు విపక్షనికి పెద్దగా బలం లేకుండా చేసిన తీరు మరింత జోష్ ని ఇచ్చింది. దానికి ముందు మహారాష్ట్రలో ఇదే విధంగా విపక్షన్ని కకావికలు చేస్తూ ఎన్డీయే తన దూకుడు చూపించింది. ఇలా చూస్తే కనుక కేంద్రంలో వరసగా మూడవ సారి అధికారంలోకి రావడమే కాకుండా 2024 తరువాత దేశంలో జరిగిన హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ బీహార్ వంటి చోట్ల బీజేపీ దాని మిత్ర పక్షలు మంచి విజయాన్ని నమోదు చేయడంతో కమలనాధులు ఇపుడు కదనోత్సాహంతో ఉన్నారు.

కీలకమైన ఏడాదిగా :

ఇక 2026 అన్నది బీజేపీకి కీలకమైనదిగా మారుతోంది. ఈ ఏడాది ఏకంగా అయిదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు ఉన్నాయి. అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరీలలో ఈ ఎన్నికలు ఈ ఏడాది మధ్యలో జరగనున్నాయి. ఇందులో అసోంలో మాత్రమే బీజేపీ అధికారంలో ఉంది. దానిని నిలబెట్టుకుంటూ మిగిలిన వాటిలో కూడా తన సత్తా చాటాలని బీజేపీ ఉబలాట పడుతోంది. పశ్చిమ బెంగాల్ లో ఇప్పటికే ఆపరేషన్ కమలం స్టార్ట్ చేసి ఒక లెవెల్ లో పొలిటికల్ సౌండ్స్ ని క్రియేట్ చేసిన బీజేపీ తమిళనాడులో కూడా తనదైన వ్యూహ రచన చేస్తోంది. సూపర్ స్టార్ విజయ్ టీవీకే పార్టీని కలుపుకుంటే డీఎంకే ని ఓడించడం డెడ్ ఈజీ అవుతుందని లెక్క పక్కాగా వేసుకుంటోంది. ఈ ఫలితాలే పుదుచ్చేరీలో రిపీట్ అవుతాయని అంచనా ఉంది. ఇక మరో సౌత్ స్టేట్ అయిన కేరళలో బీజేపీ విజయబావుట ఎగరేయడానికి భారీ స్కెచ్ నే గీసి సిద్ధం అంటోంది.

మిషన్ తో పవర్ ఫుల్ గన్ :

ఇదిలా ఉంటే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కేరళలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం తిరువనంతపురంలో మిషన్ 2026 ను ఆదివారం ప్రారంభించారు. తిరువనంతపురంలోని కౌడియార్‌లోని ఉదయ్ ప్యాలెస్ కన్వెన్షన్ సెంటర్‌లో స్థానిక సంస్థలకు ఎన్నికైన బీజేపీ సభ్యుల రాష్ట్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ కేరళలో కాషాయదళం మార్చ్ కి రెడీగా ఉండాలని ఉత్తేజపూరితమైన సందేశం ఇచ్చారు. వికసిత కేరళను నిర్మించడానికి బీజేపీ కృషి చేస్తోందని ఆయన చెబుతూ ఆ లక్ష్యన్ని సాధించడానికి రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ టార్గెట్ అని చెప్పాల్సింది చెప్పేసారు వికసిత భారతదేశానికి మార్గం వికసిత కేరళ నుండే అంటూ ఆయన రూట్ మ్యాప్ కూడా ఏంటో చూపించారు

గెలుపు బాటలోనే :

బీజేపీ కేరళలో అంతకంతకు వికసిస్తోందని అమిత్ షా గుర్తు చేస్తూ కొన్ని



గణాంకాలను క్యాడర్ ముందుంచారు 2014లో పోటీ చేస్తే కేవలం 11 శాతం ఓటు షేర్ వచ్చిందని అది కాస్తా 2024 లోక్ సభ ఎన్నికల నాటికి 20 శాతానికి ఎగబాకింది అని ఆయన లెక్క చెప్పారు. ఇక 2026 ఎన్నికల నాటికి ఆ నంబర్ కాస్తా 40 శాతం ఓటు షేర్ వైపుగా ఎందుకు మారదని ఆయన ప్రశ్నించారు. అది కచ్చితంగా జరిగి తీరుతుందని ఆయన చెప్పడం విశేషం. కేరళ ప్రజలు బీజేపీ వెంట ఉన్నారని ఆయన అంటూ తొందరలో జరిగే ఎన్నికల్లో కేరళ పీఠం బీజేపీ పరం కావడం తథ్యమని జోస్యం చెప్పారు.

ఇద్దరు మంత్రులు దోషులు :

ఇక శబరిమల బంగారు వివాదం కేసు గురించి కేంద్ర మంత్రి అమిత్ షా ప్రస్తావిస్తూ ఇద్దరు మంత్రులు ప్రజల దృష్టిలో దోషులుగా ఉన్నారని సంచలన కామెంట్స్ చేశారు. అయినా ఇపుడున్న పరిస్థితుల్లో దీనిపై నిష్పక్షపాత విచారణ జరగడం సాధ్యం కాదని ఆయన అన్నారు. శబరిమల ఆస్తులను కాపాడలేని వారు మన నమ్మకాలను కూడా కాపాడలేరని ఆయన కేరళ ప్రభుత్వం తీరుని ఎండగట్టారు. శబరిమలలో జరిగిన పరిణామాల పట్ల యావత్ దేశం ఆందోళన చెందుతోందని అమిత్ షా చెప్పడం విశేషం. ఇక ప్రధానమంత్రి సమతుల్య అభివృద్ధి నమూనాను దేశంలో ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు.

కేరళలో బీజేపీ బిగ్ సౌండ్ :

అదే విధంగా భారతదేశంలో మౌలిక సదుపాయాలు ప్రపంచ స్థాయికి అభివృద్ధి చెందాయని అంటే అది ఎన్డీయే ప్రభుత్వం గొప్పదనం అన్నారుఇ. దేశంలో సాగుతున్న ప్రగతి కేరళకు కూడా విస్తరించాల్సి ఉందని అన్నారు. అందుకే కేరళ కూడా విదేశీ మారక ద్రవ్యంపై ఆధారపడకుండా సమగ్ర అభివృద్ధిని తొందరగా ప్రారంభించాలని ఆయన సూచించారు. అది జరగాలీ అంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం కచ్చితంగా ఉందని ఆయన స్పష్టం చేస్తున్నారు. మొత్తానికి మిషన్ -2026 అంటూ కేరళలో బీజేపీ బిగ్ సౌండ్ చేస్తోంది. మరి రిజల్ట్ ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# కార్పొరేషన్.. నో కోఆపరేషన్.. నిధుల్లేక కార్పొరేషన్లు నిర్వీర్యం

హైదరాబాద్, యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచి, ఉపాధి చూపించి ఆర్థిక దన్ను కల్పించాల్సిన కార్పొరేషన్లు నిర్వీర్యం అవుతున్నాయి. నిధుల్లేక, పాలవకర్గాలూ లేక, కార్యాలయాలు అసలే లేక నీరసించిపోతున్నాయి. చేయూతను అందించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడంతో ఆ సహకార సంస్థలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. సంక్షమ పథకాల అమలును పర్యవేక్షంచాల్సిన ఆ కార్పొరేషన్లు కేవలం ప్రణాళికలకే పరిమితమవుతున్నాయి. వీటి ఉనికి ప్రశ్నార్థకంగా మారడంతో వెరసీ రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువతకు రాయితీపై రుణాలు మంజూరు చేసి, నైపుణ్యాభివృద్ధిని పెంచి దారిచూపే సమున్నత లక్ష్యంతో కేసీఆర్ సర్కారు 17 ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటుచేసింది. దళితబంధు, బీసీ బంధుతోపాటు యువత స్వయం ఉపాధి యూనిట్లకు నిధులు మంజూరు చేసింది. దీంతో ఆనాడు కొత్త రాష్ట్రమైనా ఎంతోకొంత ఆర్థిక పరిపుష్ఠి కల్పించి ఊపిరూలూదింది. సంక్షమ పథకాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. రెండేండ్ల కిందట గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మరో 13 కార్పొరేషన్లను ఏర్పాటుచేసింది. కానీ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, విడుదల చేయకుండా విమర్శను మూటగట్టుకున్నది.

పట్టాలెక్కని 'యువ వికాసం'

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా యువతకు ఉపాధి కల్పనకు హామీ ఇచ్చింది. యువ వికాసం పథకం కింద 5 లక్షల మందికి యువతకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రాయితీ రుణాలు అందిస్తామని ప్రకటించింది. ఇందుకు 6,000 కోట్లు కేటాయించినట్టు ఘనంగా చెప్పుకొన్నది. 2024 ఫిబ్రవరి, మార్చిలో దరఖాస్తులు స్వీకరించింది. సుమారు 16 లక్షల దరఖాస్తులు రాగా, అర్హులను ఎంపిక చేసి తెలంగాణ ఆవిర్భావ దినమైన 2024 జూన్ 2న రుణమంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ఆర్భాటం చేసింది. కానీ అంతలోనే వెనక్కి తగ్గి, ఆచరణలో చేతులెత్తేసింది. 19 నెలలు దాటినా ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో కార్పొరేషన్లను పరిపుష్ఠం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. ఆచరణలో విఫలమైందని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మండిపడుతున్నాయి.

నిధుల్లేవు.. నిలువనీడలేదు

రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల కింద వివిధ సహకార సంస్థలను ఏర్పాటుచేశారు. బీసీ సంక్షమ శాఖ కింద బీసీ కార్పొరేషన్‌తోపాటు ఎంబీసీ, రజక, నాయీబ్రాహ్మణ, కల్లుగీత, వడ్డెర, సగర, వాల్మీకి/బోయ, భట్రాజు,




మేర, మహేంద్ర, శాలివాహన, పెరిక, విశ్వబ్రాహ్మణ, పూసల, ముదిరాజ్, గంగపుత్ర కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీటిలో కేవలం 5 సహకార సంస్థలకే కార్యాలయాలు, చైర్మన్లు, పాలకవర్గాలు ఉన్నాయి. మిగతా వాటికి కనీసం నిలువనీడ కూడాలేదు. ఎస్సీ సంక్షమ శాఖ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మాలలు, మాదిగలకు వేర్వురుగా కార్యాకలాపాలు నిర్వహిస్తామని ఉత్తర్వులు ఇచ్చారు. కానీ ఆచరణలో మాత్రం ప్రభుత్వం విఫలమైంది. ఎస్టీ సంక్షమ శాఖ పరిధిలోని ట్రైకార్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించారు. ఇందులో లంబడాల కోసం సంత్ సేవాలాల్ లంబడా, ఆదీవాసీలకు కుమ్రం భీం కార్పొరేషన్, ఎరుకలకు ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. కేవలం ఎస్సీ కార్పొరేషన్‌కు మాత్రమే కార్యాలయం ఏర్పాటుచేశారు. మిగతా వాటి ఉనికి లేదు. మైనార్టీ సంక్షమ శాఖ పరిధిలో ఒకే కార్పొరేషన్ ఉండగా ముస్లింలు, క్రిస్టియన్లకు వేర్వేరు కార్యాకలపాలు నిర్వహిస్తామని ప్రకటించారు. కానీ ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. దివ్యాంగుల శాఖ పరిధిలో దివ్యాంగుల కార్పొరేషన్, వెల్ఫేర్‌బోర్డు, మహిళా శిశు సంక్షమ శాఖ పరిధిలో మహిళా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

పేరుకే ఆర్యవైశ్య కార్పొరేషన్

బీసీ సంక్షమ శాఖ పరిధిలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ సర్కార్ తొలుత ఉత్తర్వులు జారీచేసింది. 2024 మార్చిలో చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ క్రియాశీలక నాయకురాలు కాల్వ సుజాతను నియమించింది. ఈ సంస్థ ద్వారా ఆర్యవైశ్యులకు సంక్షమ ఫలాలు అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. కానీ నాటి నుంచి ఇప్పటివరకు ఈ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి కార్యాకలపాలు నిర్వహించలేదు. కనీసం ఏ ఒక్కరోజూ సమావేశం నిర్వహించిన దాఖలాలూ

# సంక్రాంతి వరకు చలి తీవ్రత...



హైదరాబాద్,గత కొద్దిరోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉదయం, సాయంత్రం వేళల్లో వీస్తున్న చలిగాలులతోపాటు దట్టమైన పొగమంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో చలి తీవ్రత మరింత పెరిగిందని వెల్లడించింది. దీని ప్రభావంతో 10 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవ్వగా.. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది.సంక్రాంతి వరకు చలి తీవ్రత ఇలా నే ఉంటుందని తెలిపింది. ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు నుంచి మూడు వరకు తక్కువగా నమోదవుతాయని పేర్కొన్నది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రత కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ)లో 7.0 డిగ్రీలుగా నమోదైనట్టు వెల్లడించింది. ఆదిలాబాద్ జిల్లా బేలలో 7.0, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 8.9, రంగారెడ్డి జిల్లా మోయినాబాద్‌లో 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. వనపర్తి, జోగులాంబ గద్వాల మినహా అన్ని జిల్లాల్లో సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వెల్లడించింది.

# జంగా సైతం రేసులోకి... పీటముడి బిగుస్తోంది

అమరావతి,ఏపీలో రాజ్యసభ సీట్ల కోసం పోటీ ఒక రేంజిలో సాగుతోంది అన్నది తెలిసిందే. ఉన్నవి నాలుగు సీట్లు ఆశావహులు మాత్రం అధికంగా ఉన్నారు. ముఖ్యంగా టీడీపీలో అయితే పోటీ వేరే లెవెల్ అని అంటున్నారు. జూన్ లో ఏపీ నుంచి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామి రెడ్డి, పరిమళ్ నత్వాని, టీడీపీ నుంచి సానా సతీష్ రిటైర్ అవుతున్నారు. ఇందులో సానా సతీష్ గత ఏడాది మోపిదేవి వెంకట రమణ వైసీపీకి ఎంపీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరడంతో ఖాళీ అయిన సీటు నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయన పదవీ కాలం మరీ ఏడాదికి మాత్రమే పరిమితం అయింది. దాంతో ఆయనకే మరో ఆరేళ్ల పాటు ఈ పదవిని రెన్యూవల్ చేస్తారు అని అంటున్నారు.

మూడింటిలో ఒకటి టీడీపీకి :

అలా చూస్తే మిగిలిన మూడు సీట్లో మరో సీటు టీడీపీకి దక్కుతుంది. జనసేన బీజేపీ చెరొకటి తీసుకుంటాయి. ఇక టీడీపీలో ఉన్న ఒక్క సీటుకు పోటీ తీవ్రంగా ఉంది అని అంటున్నారు. మాజీ మంత్రి యనమల రామక్రిష్ణుడు రాజ్యసభకు వెళ్ళాలని చూస్తున్నారు. ఆయన చాలా కాలంగా ఈ పదవి విషయంలో ఆశలు పెట్టుకున్నారని చెబుతున్నారు. అలాగే లోక్ సభ మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కూడా ఈ పదవిని గట్టిగానే కోరుకుంటున్నారు. దేవినేని ఉమా మహేశ్వరరావు పేరు కూడా వినిపిస్తోంది. టీడీపీ సీనియర్ నాయకుడు వర్ల రామయ్య కూడా ఈ పదవి కోసం చూస్తున్నారు. ఇపుడు బీసీ కోటాలో కొత్తగా మాజీ ఎమ్మెల్యే జంగా క్రిష్ణమూర్తి రేసులోకి దూసుకుని వచ్చారు అని అంటున్నారు.

అసంతృప్తి అందుకేనా :

ఆయన వైసీపీలో ఎమ్మెల్సీగా ఉండేవారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా దక్కింది. అయితే 2024 ఎన్నికల్లో గురజాల టికెట్ దక్కలేదని వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయనకు టీటీడీ భోర్డు మెంబర్ పదవి దక్కింది. అయితే ఆయన గురజాల ఎమ్మెల్యే సీటుని 2029 ఎన్నికల్లో కోరుతున్నారు. కానీ అది మాతం జరిగేలా లేదని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అనేకసార్లు గెలిచిన యరపతినేని శ్రీనివాసరావుకే ఆ టికెట్ అని అంటున్నారు. దాంతో జంగా క్రిష్ణ మూర్తి రాజ్యసభ రేసులోకి వస్తున్నారు అని అంటున్నారు. పెద్దల సభకు తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారని అంటున్నారు.

సంకేతాలు అవే :

ఇప్పటికే ఆయన ఈ దిశగా అధినాయకత్వానికి సంకేతాలు పంపించారు అని అంటున్నారు. టీటీడీ బోర్డు మెంబర్ కి రాజీనామా వెనక వేరే కారణాలు అని



ప్రచారంలో ఉన్నా ఆయన ఎమ్మెల్యే టికెట్ వచ్చే ఎన్నికల్లో దక్కకపోతే రాజ్యసభకు పంపితే తనకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు అని అంటున్నారు. ఇప్పటికే అనేక మంది ఉన్న ఒకే సీటు కోసం పోటీ పడుతున్న వేళ జంగా క్రిష్ణమూర్తి కూడా అదే సీటు కోరితే అధినాయకత్వం ఏమి చేస్తుంది అన్నదే చర్చగా ఉంది. అయితే ఆయన బీసీ వర్గానికి చెందిన కీలక నేతగా ఉన్నారు కాబట్టి ఎమ్మెల్సీ పదవిని ఆఫర్ చేయవచ్చు అని అంటున్నారు. మరి ఆయన అసంతృప్తి దానితో ఆగుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది అంటున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

అనారోగ్య కారణాలతో విధుల నుంచి తప్పుకోవాల్సి వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఊరట కల్పించింది. వారి భవిష్యత్ భద్రతకు సంబంధించి పరిహారం, ప్రత్యామ్నాయ ఉద్యోగాల అంశాల్లో కీలక ఆదేశాలు జారీ చేసింది. రవాణా శాఖ జారీ చేసిన జీవో నంబర్ 58ను ప్రాతిపదికగా తీసుకున్న కోర్టు, అర్హులైన ఉద్యోగులు తమకు అల్టర్నేట్ ఉద్యోగం కావాలా లేదా ఆర్థిక పరిహారం కావాలా అనే అంశాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించింది. ఇందుకోసం ఉద్యోగులకు 8 వారాల గడువు ఇచ్చింది.

కోర్టు ఆదేశాల ప్రకారం,

- అదనపు పరిహారం కోరిన ఉద్యోగుల విషయంలో మూడు నెలల్లోగా తుది నిర్ణయం తీసుకోవాలి- ప్రత్యామ్నాయ ఉద్యోగం కోరినవారికి, అందుబాటులో ఉన్న ఖాళీలను బట్టి గరిష్టంగా ఆరు నెలల్లోగా నియామకం లేదా పరిష్కారం ఇవ్వాలిఅని రవాణా శాఖను హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

ఉద్యోగుల కుటుంబాలకు ఊరట

# జైళ్లశాఖలో గాడితప్పిన పాలన...



హైదరాబాద్,హెూంశాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. హెూంశాఖ కూడా సీఎం రేవంత్‌రెడ్డి పరిధిలోనే ఉండటంతో జైళ్లశాఖలో పరిపాలన నత్తనడకన సాగుతున్నది. సెంట్రల్, డిస్ట్రిక్ట్, సబ్ జైళ్లలో పూర్తిస్థాయి అధికారులు కూడా లేకపోవడంతో పరిస్థితులు అధ్వానంగా మారాయని అధికారులే వాపోతున్నారు. ఉన్నతాధికారి విపరీత ధోరణితో వేగలేకపోతున్నామని నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే జైళ్లశాఖలో పరిస్థితి పూర్తిగా చేజారిపోతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జైళ్ల దుస్థితి గురించి అధికారులే ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నారంటే సమస్యల తీవ్రత అర్థం చేసుకోవచ్చు.

పట్టించుకోని సర్కార్..పారిపోతున్న ఖైదీలు

తెలంగాణలోని రెండుప్రధాన జైళ్లతోపాటు జిల్లా, సబ్‌జైళ్లలో ఇన్‌చార్జుల పాలన అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్రంలో 11 జైళ్లలో ఇన్‌చార్జుల పాలన నడుస్తుందంటే పర్యవేక్షణ ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. జైళ్లలో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా వేధిస్తున్నది. ఉదాహరణకు 140 మంది సిబ్బంది ఉండాల్సిన చర్లపల్లి కేంద్ర కారాగారంలో సగానికి పైగా ఖాళీలు ఉన్నాయని, మిగతా జిల్లాల్లోనూ పరిస్థితి ఇలాగే ఉన్నదని అధికారులు చెప్తున్నారు. జైళ్లశాఖ డీజీకి, హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎనిమిది నెలలుగా ఉద్యోగోన్నతులు పెండింగ్‌లో పెట్టారని చెప్తున్నారు. జైళ్లలో నిఘాలోపాన్ని ఆసరాగా చేసుకుని ఖైదీలు పారిపోవడం, పారిపోయేందుకు యత్నించడం పరిపాటిగా మారింది. ఇటీవల చర్లపల్లి సెంట్రల్ జైల్ నుంచి ఇద్దరు ఖైదీలు రోజుల వ్యవధిలోనే పారిపోయారు. ఆసిఫాబాద్, పరకాల, సత్తుపల్లి నుంచి కూడా ఇద్దరు ఖైదీలు పరారయ్యారు. జైళ్లలోని సీసీ కెమెరాలు చాలాచోట్ల పనిచేయకుండా అంకారప్రాయంగా మారిపోయాయి.

సిబ్బందికి పైసలిస్తే అన్నీ నడుస్తయి!

అధికారులు, సిబ్బంది చేతులు తడిపితే జైళ్లలోకి ఏదైనా తీసుకెళ్లొచ్చు అని ఖైదీలు, వారి బంధువులు నిరూపిస్తున్నారు. జైలులో ఉన్నా రాజభోగాలు అనుభవించడానికి సిబ్బంది అవకాశం కల్పిస్తున్నారు. ఇటీవల సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఖైదీలు కోరిన ప్రత్యేక వసతులు కల్పించేందుకు లంచం మొత్తాన్ని ఫోన్‌పే చేయించుకున్న వైనం చర్చనీయాశమైంది. చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్లలోనూ ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఖైదీలు జైలు లోపలికి వెళ్లేటప్పుడే గంజాయి వెంట తీసుకెళ్తున్న ఉదంతాలు బయటపడుతున్నాయి. పలువురు ఖైదీలు దవాఖానలకు వెళ్లినప్పుడు గంజాయి సేవిస్తున్నారు. అడ్డుచెప్తే జైలు సిబ్బందిపై దాడులు చేస్తున్నారు. ఖైదీలు అనుమానాస్పదంగా మరణిస్తున్నా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా సంరక్షణ, పర్యవేక్షణలో అధికారులు శ్రద్ధ వహించడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

జైలు సిబ్బంది ఆరోగ్యం గాలికి

పోలీసుశాఖలో అమలు చేస్తున్న 'ఆరోగ్య భద్రత' పథకాన్ని జైళ్లశాఖలోనూ అమలు చేస్తామంటూ నిరుడు ఆగస్టులో హెూంశాఖ జీవో జారీ చేసింది. జీవో అమలు కోసం క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సుమారు 1,600 మంది ఎదురుచూస్తున్నారు. వైద్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం, హెూంశాఖ నిర్లక్ష్యంపై సిబ్బంది తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరంగల్‌లో సంగారెడ్డి జైల్ వార్డెర్ రాకేశ్ రైలు ప్రమాదంలో మృతి చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆరోగ్య భద్రత అమలు చేసి ఉంటే రాకేశ్ కుటుంబానికి సుమారు రూ.కోటి పరిహారం వచ్చేది. కానీ రాకేశ్ కుటుంబానికి జైలు సిబ్బంది తలా రూ.వెయ్యి చొప్పున జమ చేసి, కొంత మొత్తం సాయం అందించారు. వైద్య ఖర్చులకు రీయింబర్స్ చేయడంలోనూ ఇబ్బందులు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com